

keratam.in
www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
గురువారం, 01 డిసెంబర్ 2022
పేజీలు : 08

# రైతు సమస్యలపె
# గర్జించిన కాంగ్రెస్

**రైతు సమస్యలపై నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ ఆధ్వర్యంలో ఆర్డీఓకు మెమోరాండం**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశానుసరం మేరకు, సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క సూచన మేరకు నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లాలో భారీ ఎత్తున జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఏకకాలంలో వెంటనే రుణమాఫీ చేయాలని, గత ఎనిమిది సంవత్స రాలుగా ప్రకృతి వైపరీత్యాల వలన జరిగిన పంట నష్టాలకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు.ధరణి పోర్టల్ రద్దు చేసి రైతులకు న్యాయం చేయాలని, ఏదైతే ప్రాజెక్టుల నిర్మాణం వలన ప్రతి ఏట ముంపునకు గురి అవుతున్న ప్రాంతాల భూములకు శాస్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.సమగ్ర భూసర్వే జరిపి నిజమైన హక్కు దారులకు పట్టా పాసు పుస్తకాలు ఇవ్వాలని వివాదాస్పద భూములకు గ్రామా సభలు నిర్వహించి భూ సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. ఆన్ లైన్ మాత్రమే కాకుండా మాన్యువల్ రికార్డులను కూడా ఉంచాలని, 2006 అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేసి అర్హులైన అందరికి హక్కు పత్రాలు ఇవ్వాలని అన్నారు. 2014 నాటికే దరఖాస్తులు పెట్టుకొని పట్టాలు ఇవ్వని వారికి చట్ట పరంగా తగిన చర్యలు తీసుకొని హక్కు పత్రాలు అందించాలని కోరారు. దాన్యం కొనుగోలులో తరుగు పేరు మిద గత రెండు మూడు సంవత్సరాలుగా మిల్లరు చేసిన దోపిడీ మిద పూర్తి విచారణ జరపాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన వెంటనే రైతులకు ట్రాక్ సిట్ ఇవ్వాలి. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు 2 వ డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు, 8 వ డివిజన్ కార్పొరేటర్ లాకావాత్ సైదులు, 5 వ డివిజన్ కార్పొరేటర్ పల్లేబాయిన భారతి చంద్రం, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపా అధ్యక్షులు కోటేరు నర్సి రెడ్డి, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,ఖమ్మం మైనారిటీ నగర అధ్యక్షులు అబ్బాస్, గజ్జెలీ వెంకన్న, బాణాల లక్ష్మణ్, ఖమ్మం డివిజన్ అధ్యక్షులు బోజెడ్ల సత్య నారాయణ, ఏసబోయిన శ్రీశైలం, చల్లా రాంబాబు, బండి నాగేశ్వరరావు, పర్వత శ్రీను, వీరయ్య గౌడ్, షేక్ రాజీ, కాలంగి కనకరాజు, దాసరి పూర్ణ చంద్, మామీడాల పుల్లయ్య, సామినేని ముతయ్య, మల్లయ్య, సయ్యద్ మెహమ్మద్, సయ్యద్ గౌస్, ముజహిద్, పాషా, జహీర్, ఇబ్రహీం, కోటపాడు సర్పంచ్ బాతుల సుధాకర్, రఘునాథ పాలెం మండల ముఖ్య నాయకులు భూక్యా బాలాజీ, మారం కరుణాకర్ రెడ్డి, కొంటేముక్కుల నాగేశ్వరరావు, జోనా బోయిన పాపయ్య,కిలారు వెంకట రమణ, నునావాత్ హరీసింగ్, ఆలస్యం సూరయ్య, భూక్యా వెంకన్న, బోడా తావుర్య నాయక్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ చైర్మన్ పేరం యశ్వంత్ వర్ధన్, వెంకటేష్ ఆరిష్ దదిమి తది తరులు పాల్గొన్నారు.

## దేశానికే ప్రతిష్టాత్మకం
# తెలంగాణా రోడ్లు
## టీఆర్ఎస్ లోక్‌సభ పక్షనేత నామ



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నాణ్యతతో నిర్మిస్తున్న రహదారుల వల్ల తెలంగాణ కీర్తి ప్రతిష్టలు దేశ, విదేశాల్లో మరింతగా పెరగడంతో పాటు రాష్ట్రాభివృద్ధి శరవేగంగా జరుగుతుందని టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఇక్కడ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో నిర్మితమైన రహదారులు యావత్ దేశానికే తలమానికంగా ఉండి, అద్దంలా మెరుస్తున్నాయని అన్నారు. బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సు, అభివృద్దే లక్ష్యంగా రహదారుల నిర్మాణం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మారుమూల గ్రామాలను ప్రధాన రహదారులకు కలుపుతూ నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. ఫలితంగా ఆయా మార్గాల్లో ట్రాఫిక్ సమస్యలు తొలగిపోవడమే కాకుండా సరుకు రవాణా, రాకపోకలకు మార్గం సుగామం అవుతుందన్నారు. ముఖ్యంగా రైతులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటున్నాయని చెప్పారు. ఫలితంగా ప్రజల ఆదాయాలు కూడా గణనీయంగా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. రహదారుల నిర్మాణం, విస్తరణ, బలోపేతంతో మరింత అభివృద్ధికి అవకాశం ఏర్పడిందన్నారు. రోడ్ల నిర్మాణంలో తెలంగాణ ప్రభుత్వం మేటిగా ఉందన్నారు. సీఎం కేసీ ఆర్ గ్రామీణ రోడ్లకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో భారీగా రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, ప్రాధాన్యత క్రమంలో సామాజిక అంశాలను పరిగణలోకి తీసికొని ఎంపీ ల్యాడ్స్ నిధులను సిమెంట్ రోడ్ల నిర్మాణానికి మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు రహదారుల గురించి తన దృష్టికి తీసుకొచ్చారని నామ చెప్పారు.వారి వినతులను పరిగణలోకి తీసుకుని తాజాగా ఎంపీ ల్యాడ్స్ కింద ఆరు రోడ్లకు రూ. 30 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. సామాజిక వర్గాల వారీగా రోడ్లకు నిధులు మంజూరులో ప్రాధాన్యత ఉంటుందని నామ చెప్పారు, కొణిజర్ల మండలం లింగగూడెం, నేలకొండపల్లి మండలం చెన్నారంలలో ఎస్సీ సామాజిక వర్గానికి ప్రాధాన్యత కల్పించి, సిమెంట్ రోడ్లను మంజూరు చేశామన్నారు.

## ఆళ్లమురళి కుమార్తెకు
# మాజీ ఎంపీ పొంగులేటి ఆశీర్వాదం



**కొత్తగూడెం బ్యూరో, కెరటం న్యూస్**

తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొత్తగూడెం నియోజ కవర్గంలో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా కొత్తగూడెంలో జరిగిన ఆళ్ల మురళి కుమార్తె వివాహ నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్నారు. త్వరలో ఒకటి కాబోయే నూతన వధూ వరులను ఆశీర్వ దించారు. నిండునూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాం క్షించారు. అనం తరం పాల్వంచ మండలంలో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు.

# రిపోర్టర్‌కు టియుడబ్ల్యూజే(ఐజేయు) నివాళి





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

అనారోగ్యంతో మృతి చెందిన ఆంధ్రప్రభ సిటీ రిపోర్టర్ కిషోర్ కుమార్‌కు టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా కమిటీ ఘన నివాళులర్పించింది. మలేరియా జ్వరంతో బాధపడుతూ బుధవారం ఉదయం మరణించిన కిషోర్ కుమార్ భౌతిక కాయాన్ని టియుడబ్ల్యూజే( ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రాంనారాయణ, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్, నగర కమిటీ అధ్యక్షులు మైసా పాపారావు, కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, జిల్లా ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్ కనకం సైదులుతో పాటు నల్లి శ్యామ్ తదితరులు సందర్శించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అంత్యక్రియల కోసం కొంత నగదును అందజేశారు. కిషోర్ మృతి పట్ల ఎలక్ట్రాన్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు జిల్లా జిల్లా నాయకులు భూపాల్ రావు, మురారి,ఉపాధ్యక్షులు మైనోద్దీన్, కార్యనిర్వక కార్యదర్శి యోగి నాటి మాధవరావు ,జిల్లా కోశాధికారి జనతా శివ తదితరులు సంతాపం ప్రకటించారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం



**కూసుమంచి, కెరటం న్యూస్**

పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్ర లో చేపట్టీన నిరసన ధర్నా కార్యక్రమంలో పాల్గొని టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు మాట్లాడుతు రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని,అందుకే రైతుల కోసం, రైతుల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పోరాటం చేస్తుందని రైతుల కోసం, రైతుల సంక్షేమం కోసం రాహుల్ గాంధీ వరంగల్ జిల్లాలో జరిగిన రైతు గర్జనలో రైతు డిక్లరేషన్ ప్రకటించారని తెలిపారు. ఆ ఢిక్లరేషన్ రైతులకు మేలు చేస్తుందన్నారు. కానీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక పథకాలను తీసుకోస్తుందని అన్నారు. రైతుల కోసం కాంగ్రెస్ విరామం లేని పోరాటం చేస్తుందన్నారు. ఇటీవలే రైతు సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ పీసీసీ, సీఎల్పీ నేతలతో పాటు కాంగ్రెస్ ముఖ్య నాయకత్వం ప్రభుత్వ సీఎస్ కు వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక ప్రభుత్వం పై ,ప్రజా సమస్యల పరిష్కారానికై కాంగ్రెస్ పార్టీ పోరాడుతుంది..రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ద్వారా వందలాధి మంది నిరుపేద రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పాస్ పుస్తకాల కోసం రోజుల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టు ప్రదక్షణలు చేస్తున్నారని ఆరోపించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని ఇప్పటి వరకు ఆ ఊసేలేకుండా చేశారని అన్నారు. మరో పక్క పోడు భూముల సమస్యను పరిష్కరిస్తామని హామినిచ్చిన సీఎం కేసీఆర్, ఇప్పటి వరకు పోడు భూముల విషయం పట్టించుకోవడం లేదని, పారెస్టు అధికారులను సర్వేకు పంపించి రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. రైతాంగం చాలా సమస్యలతో సతమతమవుతున్నారని, రైతులను ఆదుకునేందుకు కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉండాలని, వారి కోసం పోరాటం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

**కార్యకర్తలకు అండగా ఉంటాం: రాయల నాగేశ్వరరావు**

పాలేరు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలు నిత్యం అందుబాటులో ఉంటానని, కార్యకర్తలకు అండగా ఉంటానని పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు హామినిచ్చారు. అధికార పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని, వాటిని తిప్పికొడతామని అన్నారు. కార్యకర్తలను రక్షించుకునే బాధ్యత జిల్లా నాయకులుగా మాపై ఉందని, తప్పకుండా అండగా ఉంటామని, ఈగ కూడా వాలకుండా చూసుకునే బాధ్యత మాదేనని భరోసానిచ్చారు. రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీదే. .పాలేరు నియోజకవర్గం లో కందాల ఉపేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఎన్ని కేసులు పెట్టీన భయపడేది లేదు.కాంగ్రెస్ కార్యకర్తలరా మీరు ఎవరికి భయపడలిసిన అవసరం లేదని, కేంద్ర రాష్ట్రప్రభూత్వాలు అవలంభిస్తూన ప్రజా వ్యతిరేక విధానలపై పోరాడాలని పిలుపు నిచ్చారు..తదనంతరం ర్యాలీ గా బయలుదేరి తహసీల్దారు కి వినతి పత్రం సమర్పించారు..

# వెంకన్న మృతి పార్టీకి తీరనిలోటు..నున్నా

**ఖమ్మం, కెరటం న్యూస్**

43 డివిజన్ సిపిఎం పార్టీ సానుభూతిపరుడు డోన్ వన్ వెంకన్న మృతికి సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సంతాపం తెలియజేసి నివాళులర్పించారు. 43 డివిజన్ లో పార్టీ ఆధ్వర్యంలో జరిగిన అనేక పోరాటాల్లో పాల్గొన్నరని గుర్తు చేశారు.వెంకన్న మృతికి సంతాపం కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు. మృతదేహాన్ని సందర్శించి నివాళ్ళర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, వై విక్రమ్ జిల్లా కమిటీ సభ్యులు ఆర్. ప్రకాష్, డివిజన్ నాయకులు కాంపాటి వెంకన్న, చెరుకుపల్లి వీరభద్రం,డి.నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



# రేపు ప్రజా సమస్యలపై పోరుబాట



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సొంత స్థలం కలిగిన పేదలందరికీ ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలనిఊ డిమాండ్ చేస్తూ డిసెంబర్ 2 శుక్రవారం నాడు నగరంలోని అన్ని ప్రాంతాల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలియజేశారు. బుధవారం సుందరయ్య భవన్ నందు సీపీఎం నగర నాయకులు నర్రా రమేష్ అధ్యక్షుతన జరిగిన సమావేశంలో నున్నా మాట్లాడుతూ నగరంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కోసం పార్టీ కార్యకర్తలందరూ ప్రజల వద్దకు వెళ్లనున్నట్లు వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం స్కీం లో విఫలం చెందిందని విమర్శించారు. ప్రభుత్వం ప్రజలందరికీ ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చి సంవత్సరాలు దాటిన మాటలు నీటిమూటలుగా మారాయని అన్నారు. అన్ని డివిజన్ లో సమగ్రంగా సర్వే నిర్వహించి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు హుస్సేన్, భద్రం, కె వెంకన్న , బి రవీంద్ర, పి వాసు, కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తుల స్వార్థానికి మీ జీవితాలు బలి చేసుకోవద్దు..కందాళ



**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

కొంతమంది వ్యక్తుల రాజకీయ స్వార్థానికి విలువైన మీ జీవితాలను బలి చేసుకోవద్దని పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గువ్వలగూడెం గ్రామంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ శాఖమూరి సతీష్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. తొలుత గ్రామంలో కోలాట నృత్యాలు, పాటలతో భారీ ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే కందాలకు ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గువ్వలగూడెం గ్రామం గతంలో నిత్యం ఘర్షణలు కొట్లాటలకు నిలయంగా ఉండేదని నేటికీ వాటిని కొనసాగించేందుకు కొంతమంది చేస్తున్న ప్రయత్నాలను ఖండించాలన్నారు. అటువంటి వ్యక్తుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. గొడవలు పెట్టే రాజకీయాలు తనుకు తెలియదని కేవలం ఎన్నికల నాడే రాజకీయాల గురించి మాట్లాడతానని అనంతరం అభివృద్ధికే పెద్దపీట వేస్తానన్నారు. పాలేరు నియోజకవర్గంలో బయట వ్యక్తులు పెత్తనం చెలాయించాలని చూస్తున్నారని వారి కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. వారు చేస్తున్న స్వార్థపూరిత రాజకీయాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ గ్రామాన్ని అభివృద్ధిపరిచే బాధ్యత నాదని ప్రజలకు ఏ కష్టం వచ్చినా సమస్య వచ్చిన అండగా ఉంటానని, పారిపోయే స్వభావం కాదని సమస్త పరిష్కరించేంతవరకు పోరాడతానన్నారు. గ్రామానికి కావలసిన 50 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి తనవంతు బాధ్యతగా కృషి చేస్తానన్నారు. అదనంగా మరో 10 ఇండ్లు సొంతంగా నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం గ్రామ సమీపంలోని మామిడి తోటలో వనభోజనాలు నిర్వహించారు. నేలకొండపల్లి మండలంలో అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, ఎంపీడీవో కే జమలారెడ్డి, సిడిసి చైర్మన్ నెల్లూరి లీల ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంత, పార్టీ కార్యదర్శి ఎన్నబోయిన శ్రీను, కోటి సైదారెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గండు సతీష్ నంబూరు సత్యనారాయణ, అనగాని నరసింహారావు, వజ్జా శ్రీనివాసరావు, సర్పంచులు భూక్యా సుధాకర్, మందడి రాజేష్, నెల్లూరి అనురాధ, ఈజీఎస్ ఏపీవో ఆర్ సునీత, ఐకెపి ఎపిఎం అశోక్ రాణి తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్**

ఖమ్మం, నవంబర్ 30: సమీకృత జిల్లా కార్యాలయాల భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పనులను తనిఖీలు చేశారు. భవన ఆవరణలో అంతర్గత రహదారుల పనులు జరుగుతున్నట్లు ఆయన అన్నారు. ప్లాంటింగ్. మొక్కలు, పచ్చదనం అంతా వెంటనే ఆవరణలోకి తెప్పించాలన్నారు. లైట్లు, ఫ్యాన్ల బిగింపు పూర్తి కావచిందన్నారు. ఏసీ, లిఫ్ట్, ఫౌంటెన్, ఇతర విద్యుత్ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. వారంలోపల విద్యుత్ పనులన్నీ పూర్తి కావాలన్నారు. కిటికీలు, ఫ్రేములు, వెంటిలేటర్లు ఇంకనూ రావాల్సి ఉన్నవాటి విషయమై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అంతర్గత రహదారి లో 40 స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాల్సిఉందన్నారు. ఇంకనూ సరఫరా కావాల్సిన సామాగ్రి వెంటనే చేరేలా చర్యలు చేపట్టాలన్నారు. పనులన్నీ డిసెంబర్ 7లోగా పూర్తి కావాలన్నారు. అధికారులు పనుల నిరంతర పర్యవేక్షణ చేసి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా డిఆర్వో శిరీష, ఆర్ అండ్ బి ఇఇ శ్యామ్ ప్రసాద్, మునిసిపల్ ఇఇ కృష్ణ లాల్, అధికారులు, తదితరులు ఉన్నారు.






# రైతు సమస్యలపై
# కాంగ్రెస్ పోరుబాట..

## పొట్ల నాగేశ్వరరావు నాయకత్వంలో కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు..

- రైతు క్షేమమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం..
- రైతు వ్యతిరేక పథకాలతో ప్రభుత్వాలు మోసం
- అత్యవసర సమావేశాలు నిర్వహించి రైతుల సమస్యలు పరిష్కరించాలి
- ధరణి పోర్టల్ ద్వారా వందలాదిమంది నిరుపేద రైతులు తీవ్ర ఇబ్బందులు
- టీపీసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు
- పోట్ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ మయంగా మారిన కొత్తగూడెం
- సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవోకి వినతి




**శామ్, నవంబర్30(కెరటం ప్రతినిధి)**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీశ్రేణులు రైతు సమస్యలపై పోరుబాట పట్టాయి. టీపీసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో కదం తొక్కారు. సీఎల్పీ లీడర్ మల్లు భట్టివిక్రమార్క, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు సీనియర్ వైస్ ప్రెసిడెంట్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆదేశాలతో నియోజకవర్గ సమన్వయ కర్త వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సూచనలతో టీపీసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై కొత్తగూడెం నియోజకవర్గ కేంద్రంలోని సూపర్ బజార్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. పోడు భూముల బాధితులు, ధరణి పోర్టల్ బాధితులు, రుణమాఫీ జరగని రైతులు, రైతు బీమా,రైతుబంధు బాధితులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవోకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ, టిపిసిసి సభ్యులు పొట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, అందుకే రైతుల కోసం రైతు సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. రైతు కోసం రైతు సంక్షేమం కోసం రాహుల్ గాంధీ వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రకటించడం రైతులకు మేలు చేస్తుందని తెలియజేశారు. కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక పథకాలు తీసుకొచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ద్వారా వందలాదిమంది నిరుపేద రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా పోడు భూముల రైతులు, ధరణి పోర్టల్ బాధితులు, రుణమాఫీ జరగని రైతులు, రైతు బీమా, రైతు బంధు బాధితులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను తక్షణమే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జె.బి.శౌరి, ఖమ్మం జిల్లా ఓబిసి సెల్ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏనుగుల అర్జున్ రావు, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి వీరాపురం రామలక్ష్మణ్ రావు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్, సుజాత నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతలపూడి రాజశేఖర్, ముస్లిం మైనారిటీ సెల్ నాయకులు గౌస్, లోశెట్టి నాగార్జున, బిక్షపతి, నియోజకవర్గ నాయకులు, మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు మహిళలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.





# రైతుల గోడు పట్టని ప్రభుత్వం

## ఎడ్లబండితో వినూత్నంగా నిరసన వ్యక్తం చేసిన నాగా సీతారాములు

- ధరణి పోర్టల్ రద్దుచేసి రైతుల కష్టాలు తీర్చాలి
- పోడుభూములకు పట్టాలివ్వాలి
- ఏక కాలంలో రైతుభీమా అమలు చేయాలి
- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు





**శామ్, నవంబర్30(కెరటం ప్రతినిధి)**

ధరణి పోర్టల్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు లంచావతారం ఎత్తారని గ్రామీణ రైతులను అడిగితే ఈ మోసం గురించి చెబుతారని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు విమర్శించారు. కెసిఆర్ నేత్రుత్వంలోని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని రైతుల, ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ పోరుబాట పట్టిందని ఆయన అన్నారు. టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పిలుపు మేరకు భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెం లోని ధర్నా చౌక్‌లో రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అంటూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ రైతు సమస్యలను పరిష్కరించడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, కేవలం రైతు బంధు పేరిట మభ్య పెట్టే ప్రయత్నం చేస్తుందని దుయ్యబట్టారు. ఇప్పటివరకు రైతులకు పూర్తి స్థాయిలో రైతురుణమాఫీ లేదని, ఇన్ ఫుట్ సబ్సిడీ, పంట నష్టపరిహారం ఇవ్వడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు, రైతులకు రుణమాఫీ, అసైన్డ్ భూములను పంపిణీ చేసిందని, బలహీన వర్గాలకు భూయాజమాన్య హక్కులను కల్పించిందని గుర్తు చేశారు. కానీ టిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం తమ స్వార్థం కోసం ధరణి పోర్టల్ ను తీసుకువచ్చి సామాన్య రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు. ధరణి పోర్టల్ వల్ల కొందరు నిరుపేదల భూములను వారికి తెలియకుండానే కొందరు ఆక్రమించుకుంటున్నారని, అదే విధంగా ప్రభుత్వ భూములు కూడ బడాబాబుల పేరు మీద పట్టా భూములుగా మారుతున్నాయని ఆరోపించారు. రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం తాసిల్దార్ కార్యాలయం మొదలుకొని కలెక్టర్ కార్యాలయం వరకు తిరుగుతూ సగం భూమి డబ్బులు అధికారులకే ముట్ట చెప్పే పరిస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోడు సాగు విషయంలో జరుగుతున్న గొడవలు జరగకుండా తానే వచ్చి కుర్చీ వేసుకుని మరి రైతులకు పోడు పట్టాలు అందిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ కేవలం ప్రగతి భవన్ కే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. అసలు పోడు సమస్య తీర్చేందుకు సీఎం కెసిఆర్ కు తీరికా లేదా లేక కెసిఆర్ కు కుర్చీ దొరకలేదా అని ఎద్దేవా చేశారు. నిరసన అనంతరం ర్యాలీగా వెళ్లి ఆర్డిఓ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం అసెంబ్లీ ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి , టిపిసిసి పోట్ల.నాగేశ్వరరావు, జె బి శౌరి, పుచ్చకాయల.వీరభద్రం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట.దేవి ప్రసన్న సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడిరాజశేఖర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏనుగుల.అర్జున్ రావు, ప్రకాష్ రావు,29వార్డ్ మెంబర్ తంగెళ్ల .లక్ష్మణ్, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కరీంపాషా, ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు వల్లపు.యాకయ్య, ఓబిసి కొత్తగూడెం మండల అధ్యక్షులు జయప్రకాష్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాగార్జున, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గుండేటి. వెంకటరాములు, కిసాన్ సెల్ నాయకులు రాము, మల్లేష్, మోహన్, ఎస్టీ సెల్ నాయకులు రమేష్, జయరాజు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






# అంబేద్కర్ జీవిత చరిత్ర యువతకు ఆదర్శం..

## కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.శ్యాం శ్రీ




**శామ్, నవంబర్30(కెరటం ప్రతినిధి)**

పేద బడుగు వర్గాల కోసం డా. బి. ఆర్ అంబేద్కర్ ఎంతగానో శ్రమించారని తన జీవితాన్ని అంకితం చేశారని, ఆ మహనీయుని జీవిత చరిత్ర నేటి యువతకు ఆదర్శం కావాలని కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం శ్యాం శ్రీ అన్నారు. మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కొత్తగూడెం ఆధ్వర్యంలొ రాజ్యాంగ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా బుధవారం తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, గౌతమ్ నగర్, కొత్తగూడెంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ప్రసంగిస్తూ.. ప్రతి సంవత్సరం నవంబర్ 26 న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటామని దీనినే సంవిధాన్ దివాస్ అని కూడా అంటారని తెలిపారు. అంబేద్కర్ కృషి వలనె రాజ్యాంగంలో రిజర్వేషన్ ను పొందుపరిచారని కుల మతాలకతీతంగా నేడు విద్యాసంస్థలలో విద్యార్థులు చదువుకుంటున్నారంటే ఆ మహనీయుని కృషి అని తెలిపారు. రాజ్యాంగ రూపకల్పనలొ ఆయన చాలా కీలక పాత్ర పోషించారని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని న్యాయమూర్తి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాదరావు, లీగల్ సర్వీసెస్ సభ్యులు తోట మల్లేశ్వరరావు, మెండు రాజమల్లు, కళాశాల ప్రిన్సిపల్ బి. రాజేశ్వరి, వైస్ ప్రిన్సిపల్ విజయ, కొత్తగూడెం వన్ టౌన్ ఎస్ఐ షాహిన్, లెక్చరర్స్ పి.అనురాధ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడల వల్ల ఆరోగ్యం..

# టీమ్ స్పిరిట్ పెంపొందుతాయి

- డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారాయణరావు
- కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ ఫుట్ బాల్ పోటీలకు ఆతిధ్యమిస్తున్న ప్రకాశం స్టేడియం





**శామ్, నవంబర్30(కెరటం ప్రతినిధి)**

సింగరేణి కార్పొరేట్ ఆధ్వర్యంలో బుధవారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో కోల్ ఇండియా స్ధాయి ఇంటర్ కంపెనీ ఫుట్‌బాల్ టోర్నమెంట్ అట్టహాసంగా ప్రారంభమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డైరెక్టర్ ఈ అండ్ ఎం డి. సత్యనారాయణరావు హాజరయ్యారు. ముందుగా కలర్ పార్టీ స్వాగతం పలుకగా, క్రీడా జండా ఆవిష్కరించి, ఎస్ అండ్ పిసి, కోల్ ఇండియా, సింగరేణి క్రీడాకారుల వందనం స్వీకరించిన అనంతరం కోల్ ఇండియా స్ధాయి ఇంటర్ కంపెనీ ఫూట్బాల్ ను బెలూన్లు ఎగురవేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారాయణ రావు మాట్లాడుతూ... కోల్ ఇండియా స్ధాయి ఇంటర్ కంపెనీ ఫూట్బాల్ టోర్నమెంట్‌కి సింగరేణి కార్పొరేట్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం ఆతిధ్యమిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని, ఈ క్రీడా వేడుకకు విచ్చేసిన అధికారులకు, క్రీడాకారులకు స్వాగతం పలికారు. 7 రాష్ట్రాల (జార్ఖండ్, వెస్ట్ బెంగాల్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్గర్, ఒడిషా, తెలంగాణ) నుండి 9 టీంలు పాల్గొంటున్న ఈ మెగా ఫుట్‌బాల్ టోర్నమెంట్ సింగరేణి కొత్తగూడెంలో జరుగుతున్నందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. కోల్ ఇండియా నుండి 8 టీంలు పాల్గొంటున్నాయని, 9వ టీంగా సింగరేణి పాల్గొంటుందని తెలిపారు. అన్ని టీంలలోని క్రీడాకారులు చాలా ఉత్సాహంగా ఉన్నాయని, ముఖ్యంగా యువత ఎక్కువగా ఉన్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. కోల్ ఇండియా కంపెనీలలో ముఖ్యంగా విద్యుత్తు ఉత్పత్తికి తోడ్పడే కంపెనీలలో సింగరేణికి ప్రత్యేక స్ధానం ఉందని తెలియజేశారు. ప్రధానమంత్రి కల ప్రకారం 100 బిల్లీయన్ టన్నుల ఉత్పత్తికి చేరువలో ఉన్నామని, అందుకు కోల్ ఇండియా, సింగరేణి కలిసికట్టుగా కృషి చేయాలని అన్నారు. 2027 వరకు 1500 బిల్లియన్ టన్నుల ఉత్పత్తి సాధించేందుకు ప్రణాళికలు సిద్దం చేసుకోవాలని, లేకపోతే దేశ అధివృద్ధి కుంటుపడుతుందని అభిప్రాయపడ్డారు. ఆధునిక టెక్నాలజీ, నూతన సాంకేతికతలను అందిపుచ్చుకొని అభివృద్ది దిశగా అడుగులు వేయాలని సూచించారు.

సింగరేణిలో క్రీడలను ప్రోత్సహించడానికి ముఖ్య కారణం కార్మికుల యొక్క ఆరోగ్యం అని, క్రీడల వల్ల టీమ్ స్పిరిట్ పెంపొందించుకొని "ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం, ఒకే గమ్యం" గా ముందుకు సాగాలని అభిప్రాయపడ్డారు. ఈ క్రీడలలో పాల్గొంటున్న కోల్ ఇండియా సబ్సిడరీ కంపెనీలకు, అదే విధంగా సింగరేణి కి కూడా శుభాకాంక్షలు తెలిపారు. ఈసిఎల్ వర్సెస్ ఎంసిఎల్ మధ్య జరిగిన మ్యాచ్ లో ఈసిఎల్ 3-1 గోల్స్ తేడా తో ఎంసిఎల్ పై గెలిపొందినది. సిసిఎల్ వర్సెస్ ఎన్సిఎల్ మధ్య జరిగిన మ్యాచ్‌లో సిసిఎల్ 5-3 గోల్స్ తేడాతో ఎన్సిఎల్ పై గెలుపొందినది. ఎస్ఈసిఎల్ వర్సెస్ బిసిసిఎల్ మధ్య జరిగిన మ్యాచ్ లో ఎస్ఈసిఎల్ 3-0 గోల్స్ తేడా తో బిసిసిఎల్ పై గెలుపొందినది. జిఎం పర్సనల్ వెల్ఫేర్ కె.బసవయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఎంఓఏఐ అధ్యక్షులు జక్కం రమేష్, కొత్తగూడెం డిఎస్పి వేంకటేశ్వర బాబు, గుర్తింపు సంఘం టిబిజికేఎస్ కార్పొరేట్ ఉపాధ్యక్షులు సోమి రెడ్డి, ప్రాతినిధ్య సంఘం ప్రతినిధి డి.శేషయ్య, ఇతర పర్సనల్ అధికారులు, స్పోర్ట్స్ సుపర్వైసార్లు, క్రీడాకారులు, సివిల్, ఎలెక్ట్రికల్, ఎస్ అండ్ పిసి, పర్సనల్ సిబ్బంది పాల్గొన్నారు.








## ఆళ్ళ మురళి కుమార్తెకు

# పొంగులేటి ఆశీర్వాదం

**శామ్, నవంబర్30(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం తెరాస నాయకులు ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొత్తగూడెం నియోజకవర్గంలో బుధవారం పర్యటించారు పర్యటనలో భాగంగా కొత్తగూడెంలో జరిగిన ఆళ్ళ మురళి కుమార్తె వివాహ నిశ్చితార్ధ వేడుకల్లో పాల్గొన్నారు. త్వరలో ఒకటి కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు నిండునూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఆయన వెంట పినపాక మాజీ శాసనసభ్యులు ఉపాయం వెంకటేశ్వర్లు గారు, జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊకంటి గోపాలరావు, తూము చౌదరి, నాగేందర్ త్రివేది తదితరులు పాల్గొన్నారు




# ఏరియాలో నవంబర్ నెలలో 84% ఉత్పత్తి

## జనరల్ మేనేజర్ జక్కం రమేశ్

**శామ్, నవంబర్30(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం జి.ఎం. ఆఫీసు నందు గల కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రెస్ మీట్ జరిగినది. దీనికి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేశ్ హాజరయ్యారు. జనరల్ మేనేజర్ జక్కం రమేశ్ మాట్లాడుతూ.... 2022-2023 ఆర్ధిక సంవత్సరం నవంబర్ నెల కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించబడినది 13.94 లక్షల టన్నుల ఉత్పత్తి లక్షానికి గాను 11.70 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 84% ఉత్పత్తి సాధించడం జరిగినది. అలాగే కొత్తగూడెం ఏరియా 2022-23 ఆర్ధిక సంవత్సరం ఏప్రిల్ నుండి నవంబర్ వరకు 85.41లక్షల టన్నులకు గాను 74.04 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 87% ఉత్పత్తి సాదించామని తెలిపినారు. రోడ్డు, రైల్ ద్వారా నవంబర్ నెల 12 లక్షల టన్నులు, ఏప్రిల్ నుండి నవంబర్ 30వ తారీకు వరకు 78.26 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగినధి అని కొత్తగూడెం ఏరియా జిఎం జక్కం రమేశ్ తెలియజేసారు. ఈ విలేకరుల సమావేశంలో ఏరియా జిఎం జక్కం రమేశ్‌తో పాటు, ఎస్ఓటు జిఎం ఆర్.నారాయణరావు, ఏజిఎం (ఈ అండ్ ఎం) రఘు రామిరెడ్డి, ఏజిఎం (సివిల్) సూర్యనారాయణ, డి.జి.ఎం.(పర్సనల్) సామూయెల్ సుధాకర్, డి.జి.ఎం(ఐ.ఈ) యోహాన్, సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ రమనా రెడ్డి, సీనియర్ పి.ఓ. మజ్జి మురళి తదితరులు పాల్గొన్నారు.





# రైతు క్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

- **టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ**
- **భూ సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన**
- **భారీ జనసకరణతో నిండిపోయిన కొత్తగూడెం పట్టణ తహాశిల్దార్ కార్యాలయం**
- **తహసీల్దార్ రామకృష్ణకి మెమోరాండం అందజేసిన ఎడవల్లి**



**శామ్, నవంబర్30(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గం పట్టణ పరిధిలో గల జిల్లా కేంద్రంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశానుసారం టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో ధరణి, రైతు రుణమాఫీ, రైతు భిమా, రైతు బంధు అందేలా, రైతు పండించిన గింజకూ గిట్టుబాటు ధర చెల్లించి వెంటనే కొనుగోలు చేయాలని,రైతు పొడు భూమి సమస్యలు తక్షణం పరిష్కరించాలి అనే సమస్యల మీద కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు కొత్తగూడెం పోస్టఫీస్ సెంటర్ నుండి తహాశిల్దార్ కార్యాలయం వరకు భారీగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ర్యాలీ గా వెల్లి తహాశిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగిందని, సుమారు 4 గంటల పాటు నిరసన వ్యక్తం చేయడం జరిగిందని, ఈ కార్యక్రమములో టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ మాట్లాడుతు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఆడుతున్న నాటకంలో రైతులు నష్టపోతున్నారని, తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన ధరణి పోర్టల్‌లో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయని, అసలైన భూయజమనికి చెందిన భూముల వివరాలు గల్లంతువుతున్న దాఖలాలు అనేకం చోటు చేసుకున్నప్పటికి పట్టించుకున్న నాధుడు లేక భూయజమానులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, అన్ని జిల్లాలో ఇదే పరిస్థితి నెలకోవడంతో భూ హక్కుదారులు దిక్కుతోచని స్థితిలో మిగిలిపోయారని తెలిపారు, జవాబు దారీ తనంగా ఉండాల్సిన అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తుంటే భూయజమానులు ఎవరికి తమ సమస్యలు చెప్పుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు, ధరణి పోర్టల్ లో తమ భూమి వివరాలు కనిపించకపోవడంతో లక్షలాది తెలంగాణ ప్రజలు ఆందోళనలో ఉన్నారని,ప్రభుత్వ యంత్రంగంలో ఏ ఒక్కరు కూడా వారికి సమాధానం చెప్పేందుకు ఆసక్తిగా లేదని అలాంటి వారికోసం ఎవరి భూమిని వారికి న్యాయ బద్దంగా ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ రూపొందించి ముందుకు వెళ్తుందని తెలిపారు అదే విధంగా రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలి ఈ ప్రభుత్వం ప్రతి ధాన్యపు గింజను కొంటానని గతంలో ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు రైతులకు హామీ ఇవ్వడమే కాకుండా వరి పంటను ప్రోత్సహించారు తీర పంట చేతికి వచ్చిన తర్వాత రైతులకు దాన్ని అమ్ముకోవడం పెద్ద సమస్యగా మారింది తక్షణం ప్రభుత్వం పరిష్కరించాలని తెలిపారు,అదే విధంగా రైతులకు రుణమాఫీ చేస్తానని ఈ రాష్ట్ర ప్రభుత్వం 2014లో ప్రకటించింది ఇప్పటివరకు కాలేదని మండిపడ్డారు. బ్యాంకు అధికారులు రుణాలు చెల్లించాలని రైతులకు నోటీసులు పంపించి వేధిస్తున్నారని ఆరోపించారు,రైతుల బ్యాంకు ఖాతాను బ్లాక్ చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. పొడుభూముల అంశంపై కెసిఆర్ మాయమాటలు చెప్పారని పొడుభూమీ పొరుభూమిని తలపిస్తుందన్నారు. మంచిర్యాల,మహబూబాబాద్,నగర్ కర్నూల్, ఖమ్మం జిల్లాలో నిత్యం పొడు రణంతో రగులుతున్నారని పొడు భూముల పత్రాలిస్తానని కెసిఆర్ ఓట్లు వేయించుకున్నారని విమర్శించారు. ఇప్పుడు అడబిడ్డలను వివస్తను చేసి ఈడ్చిపరిస్తున్నారంటూ నిత్యం గిరిజనులకు ఫారెస్ట్ అధికారుల మధ్య గొడవలు జరగడం వీటికి ముఖ్య కారణం కేసీఆర్ చెప్పిన సమస్యలు అన్నిటికీ తక్షణమే నెరవేర్చాలని లేని పక్షాన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు,ధర్నాలు,రాష్ట్రరోకోలు వెల్లువెత్తుతాయని తెలిపి తహసిల్దార్ కార్యక్రమములో యం.ఆర్.ఓ రామకృష్ణకి మెమోరాడంను అందజేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, లక్మిదేవిపల్లి పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగరావు,చుంచుపల్లి మండల అధ్యక్షులు అంథొటి పాల్,బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, పాల్వంచ మండల అధ్యక్షులు గద్దల రమేష్, బీసీ సెల్ చుంచుపల్లి మండల అధ్యక్షులు సిరంగి శ్రీనివాస్,లక్మిదేవిపల్లి మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు విరయ్యచౌదరి, డిస్టిక్ ఎక్సుటివ్ నంబర్ కోటేశ్ నాయక్, ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్, డాక్టర్ శంకర్ నాయక్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు చారి, మైనార్టీ పట్టణ మహిళ అధ్యక్షురాలు జేరిన, మైనార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు చంద్ పాషా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, కొలిపాక సత్యనారాయణ, మాన్ సింగ్, దేవేందర్, కుషల్, ఐఎన్‌టీయూసీ నాయకులు కాలం నాగభూషణం, కాంగ్రెస్ నాయకులు,కొండం వెంకన్న గౌడ్, పంచాల నాగభూషణం, జక్కుల శ్రీనివాస్, ఇమ్రాన్, యమ్మన భాను తేజ, కట్టా సోమయ్య, శ్రీకాంత్,బీసీ సెల్ పట్టణ నాయకులు లోగాని మురళి, అంజమ్మ, అనుదీప్, అమీర్, డాక్టర్ శ్రీను, చంద్రగిరి సత్యనారాయణ, రాములు నాయక్, గడ్డిగుట్ట నరేష్, బట్టు గణేష్, గురజాల సీతయ్య, పెద్దమల్లు నాగేశ్వరరావు, చందర్, శనగ లక్ష్మణ్, శ్రీనివాసరావు, దేవిలాల్, ధరమ్ సోత్ మంచ్య మాజీ సర్పంచ్, సునవత్ బాలు, వి.మాలు, రాజేశ్వరి, శారదా, సింధు, మయూరి, కృష్ణవేణి, ఆది లక్ష్మీ, వరాలు, లక్మి, శీర్షిషా, వసంత్, యూత్/మహిళ నాయకురాళ్లు భారీగా పాల్గొన్నారు.



